విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 25, సెప్టెంబర్ 2023

మున్సిపల్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి

● కార్మికుల సమస్యలు అసెంబ్లీలో చర్చించాలి.. ● ఏఐటీయూసీ నాయకులు

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు ఆదివారం మానవహారం నిర్వహించారు. మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం ఎదుట జరిగిన ఈ కార్యక్రమానికి ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్, ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున ముఖ్య అతిధులుగా హాజర య్యారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత భయంకరమైన కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలనుపణంగా పెట్టి ప్రజలకు సేవలందించిన మున్సిపల్ కార్మికులను కరోనా వారియర్స్‌గా కొనియాడిన ప్రభుత్వాలు వారి సమస్యలు పరిష్కరించడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని సూటిగా ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రాక ముందు మడమ తిప్పను మాట తప్పను అని నమ్మబలికి ఓట్లు సీట్ల దండుకుని అధికార పీఠంపై కూర్చున్న అనంతరం రోజూ తన మాటలు తప్పుతూనే ఉన్నాడని ఘాటుగా విమర్శించారు. ప్రజల ఆరోగ్యాలు కాపాడేందుకు నిరంతరం దుర్గంధంలో పనిచేసే మున్సిపల్ కార్మికులు అనారోగ్యాల పాలైతే ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకునెందుకు కనీసం ఈఎస్ఐ కార్డులు సైతం లేవని అసహనం వ్యక్తం చేశారు.2014 కు ముందు ఉద్యోగాల్లో చేరిన కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని అప్పటి ప్రభుత్వం క్యాబినెట్ లో తీర్మానించినా కేవలం 10 వేల 4 వందల మంది మాత్రమే పర్మినెంట్ అవుతారన్నారు. అయితే 35 వేల మంది మున్సిపల్ కార్మికులకు మాత్రం ద్రోహం చేశారని మండిపడ్డారు.సగటు కుటుంబం జీవించాలంటే 26 వేల రూపాయలు అవసరమంటూ ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని అయితే రాష్ట్రంలో చాలీచాలని వేతనాలు ఇస్తున్నారని విచారం వ్యక్తంచేశారు.మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులతో పాటు పారశుద్ధ్య కార్మికులకు సైతం 26 వేల రూపాయలు నెలసరి వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్స్,వాచ్మెన్లకు 4 వేలు వేతనం ఇస్తూ గొడ్డుచాకిరి చేయిస్తున్నారని ఫుల్ టైమ్ వర్కర్లుగా గుర్తించి కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. ఆప్కాస్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వేణుగోపాల్, నాగరాజు, తిరుమలయ్య, శివకృష్ణ, కుళ్ళాయప్ప, రామాంజి, అసేన్, దేవమ్మ, కాంతమ్మ పాల్గొన్నారు.

టీడీపీ రిలే దీక్షల్లో పాల్గొన్న న్యాయవాదులు

చంద్రబాబును అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గం

కేసులో ఆయన పేరులేకున్నా అరెస్టులా..!

సైకో పోవాలి.. సైకిల్ రావాలంటూ నినాదాలు

విశాలాంధ్ర-గుంతకల్లు : గుంతకల్లు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో టీడీపీ చేపట్టిన రిలే నిరాహార దీక్షలలో టిడిపి లీగల్ సెల్ న్యాయవాదులు దీక్షలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ న్యాయవాదులు నినాదాలు చేశారు. ఈ రిలే దీక్షను సాయం త్రం సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్, టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్‌ల చేతుల మీదుగా పచ్చి టెంకాలతో విరమించారు. ఈ సందర్భంగా న్యాయవాది హేమాద్రి మాట్లాడుతూ... చంద్రబాబును అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమన్నారు.కేసులో ఆయన పేరు లేకపోవడం, అక్రమాలు జరగకపోయినా జరిగినట్లు చూపించడం, ఇది న్యాయవ్యవస్థకు తీరని కళంకమన్నారు. చంద్రబాబు ఎన్ని రోజులు జైలులో ఉన్నా కేసులు లేకుండా కడిగిన ముత్యంలా తిరిగి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రిలే దీక్షలకు సీపీఐ, ఏఐటీయూసీ, జనసేన పార్టీ నాయకులు పలు స్వచ్ఛంద సంఘాలు కూడా సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదూలు బి.లక్ష్మన్న, వెంకటేష్, ఎస్ఎల్ ప్రసాద్, రాజశేఖ, నాగరాజు, రమేష్, చంద్రశేఖర్, సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, సీపీఐ నియోజికవర్గం సహాయ కార్యదర్శి బి.మహేష్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్.ఎం.డి గౌస్, సీపీఐ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, సీపీఐ నాయకులు మొరళికృష్ణ,ఉమ్మర్ బాషా, వెంకట్ నాయక్, టిడిపి నాయకులు కేశప్ప, వాల్మీకి రాము, తలారి మస్తానప్ప, జనసేన మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వేరుశనగన పంట పరిశీలన

రైతులకు సూచనలిచ్చిన డీపీఎం లక్ష్మానాయక్

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని సోదనపల్లి యూనిట్ సోదనపల్లి, చిన్నమట్లగొంది, పెద్ద మట్లగొంది గ్రామాలలో డిపిఎం లక్ష్మా నాయక్ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వేసిన భాగ్యమ్మ వేరుశనగ మోడల్, సుంకిరెడ్డి వేరుశనగ మోడల్, సుంకిరెడ్డి కూరగాయల మోడల్ హనుమంతు సందర్శించి రైతులకు ఆదాయం వచ్చే పంటలను రిలే షోయింగ్ చేయు విధానంపై అవగాహన కల్పించారు. బీడు భూములలో కేవలం ఒకేపంట చీని, దానిమ్మ, సీతాఫలం పొలాల్లో డ్రాట్ ప్రూఫింగ్ మోడల్ విధానంలో కంది, ఆముదం, అలసంద, అనుములు, గోరుచిక్కుడు, సజ్జ విత్తనాలతో ఘనా జీవామృతం వేసి విత్తుకోవడాన్ని వివరించారు. కార్యక్రమంలో ఎస్ఆర్‌పి నరేంద్ర, జిల్లా కో-ఆర్డినేటర్ భానుమతి, పిఆర్‌పి రామచంద్ర, రైతులు పాల్గొన్నారు.

చంద్రబాబుని విడుదల చేసేంత వరకు పోరు

- టిడిపి సిపిఐ, సిపిఎం, జనసేన ఆధ్వర్యంలో ర్యాలీ..

విశాలాంధ్ర-గుంతకల్లు : టిడిపి మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆదివారం టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్. జితేంద్రగౌడ్ ఆధ్వర్యంలో మిత్రపక్షాలు జనసేన, సిపిఐ, సిపిఎం నాయకులతో కలిసి పొట్టి శ్రీరాముల కూడలి నుండి ఎన్టీఆర్ కూడలి వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ పాల్గొన్నారు. గుంతకల్లు పురవిధుల్లో చంద్రబాబును వెంటనే విడుదల చేయాలి, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి, సైకో పోవాలి.. సైకిల్ రావాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనాథ్ గౌడ్ యువ నాయకులు పవన్ గౌడ్, అనిల్ గౌడ్, సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, సిపిఐ నియోజవర్గం సహాయ కార్యదర్శి బి.మహేష్ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ మండల కార్యదర్శి రాముడుాయల్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, సీపీఐ నాయకులు మొరళికృష్ణ, ఉమ్మర్ బాషా,వెంకట్ నాయక్, టిడిపి నాయకులు తలారి మస్తానప్ప, గుమ్మనూరు వెంకటేష్, కేశప్ప, రామంజినే యులు, వాల్మికి రాము, ఆటో ఖాజా, జనసేన నాయకులు మణికంఠ, పురుషోత్తం, గుంతకల్లు నియోజకవర్గం టీడీపీ, జనసేన, సిపిఐ, సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యం..

మాజీ డిప్యూటీ మేయర్ సాకే గంపన్న

విశాలాంధ్ర-అనంతపురం: ఏపీ రాష్ట్ర భవిష్యత్తు టిడిపి అధినేత చంద్రబాబుతోనే సాధ్యమని అనంతపురం మాజీ డిప్యూటీ మేయర్ సాకే గంపన్న అన్నారు. మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ బాబుకు తోడుగా మేము సైతం అనే నినాదంతో ఆదివారం అనంతపురంలోని కమ్మ భవన్ వద్ద మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు 12వ రోజు ఎస్టీ సెల్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు కొనసాగాయి. మాజీ డిప్యూటీ మేయర్ సాకేగంపన్న మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికార దాహంతో టిడిపి నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌లో ఎంతో మంది పేద విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చిన ఘనత చంద్రబాబు దన్నారు. ఎలాంటి అక్రమాలు చోటు చేసుకో కున్నా కేవలం రాజకీయ కక్షతోనే నిందలు మోపి అరెస్టు చేయించి జైలుకు పంపారని మండిపడ్డారు. బాబు కోసం ప్రాణత్యాగానికైనా తామంతా సిద్ధంగా ఉన్నామని ఎప్పటి*కైనా న్యాయమే గెలుస్తుందన్నారు. దీక్షలో ఎస్టీటి సెల్ నగర అధ్యక్షుడు గుజ్జల మనోహర్, దీక్షలో మనోహర్ ,ఆదిశేషు, గంగవరం బుజ్జి, ఈడిగ మారుతి గౌడ్, గుజ్జల పరంధామ, మారన్న, శీనా నాయక్, మల్లికార్జున, సాకే ధనుంజయ, సూరజ్, సోము, రాజు, కిరణ్, హసీనా, కవిత, సుజాత కూర్చున్నారు, రిలే నిరాహారదీక్షలకు టీడీపీ సీనియర్ నాయకులు గౌస్ సరిపూటి రమణ, నటేష్ చౌదరి, పోతుల లక్ష్మీనరసింహులు, నారాయణస్వామి యాదవ్ పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల సమస్యలు పరిష్కరించండి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డికి విజ్ఞప్తి

విశాలాంధ్ర-ఉరవకొండ: ప్రైవేట్ పాఠశాలల సమస్యలు, యాజ మాన్యం ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని పశ్చిమరాయల సీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రరెడ్డి కలిసి ఉరవకొండ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షులు టి.రఘురాములు, సభ్యులు షేక్ బెన్షన్,కిరణ్ కుమాం విజ్ఞప్తి చేశారు. ఆదివారం విజయవాడలో ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ రాష్ట్ర సమావేశాలు జరిగాయి. సమావేశాలలో పాల్గొనడానికి వచ్చిన ఎమ్మెల్సీకి సమస్యలపై వినతిపత్రాన్ని అందజేసి రఘు రాములు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల పునరుద్ధరణ గడువు పెంపుకు సంబంధించి, అలాగే అగ్నిమాపకశాఖ ధ్రువీకరణ పత్రాలు, ప్రైవేట్ పాఠ శాల బస్సులకు సంబంధించిన నిబంధనలు సడలింపు తదితర అనేక సమ స్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ముఖ్య మంత్రి తో, విద్యాశాఖ అధికారులతో కూడా చర్చిస్తున్నామని త్వరలోనే సమస్యలను పరిష్కారం అవుతాయని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు.

సేవా దృక్పథం అలవర్చుకోవాలి

వన్ టౌన్ సీఐ రెడ్డప్ప

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: సమాజంలోని ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని అనంతపురం వన్ టౌన్ సీఐ రెడ్డప్ప పిలుపునిచ్చారు.పాత ఊరు స్వర్ణకారుల వీధిలో మీలాద్ ఉన్ న బీ పండుగ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సయ్యదా మాసుమా బీ బీ సారా బీ బీ దర్గా వద్ద కులమతాలకు అతీతంగా 12వ డివిజన్ వార్డు కార్పొరేటర్ బాబా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈనేపథ్యంలో ప్రపంచ శాంతి నుద్దేశించి దర్గాలో ప్రత్యేక దువా ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ రెడ్డప్ప మాట్లాడుతూ ప్రతి మనిషి నైతిక విలువలు పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మతసామరస్యానికి ప్రతికగా మీలాదున్ నబీ పండుగ వేడుకలు నిర్వహించుకోవడం స్ఫూర్తిదాయకం అన్నారు. అలాగే కార్పొరేటర్ బాబా ఫక్రుద్దీన్ ప్రజలకు చేరువగా సేవలందిస్తుం డడం అభినందనీయమని అన్నారు. కార్పొరేటర్ బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ నేటి తరుణంలో సమాజంలోని ప్రతి ఒక్కరు కక్షలు కార్పన్యాలకు దూరంగా ఉంటూ కలిసిమెలిసి సోదరుభావంతో మెలగాలని అలాగే సమాజాభివృద్ధికి పాటు పడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దైవానుగ్రహం కొరకు మానవతా దృక్పథంతో కార్యాలు చేపట్టి మానవత్వాన్ని చాటుతూ నిరుపేద ప్రజలను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని సిఐ రెడ్డప్ప, కార్పొరేటర్ జన బలం బాబా ఫక్రుద్దీన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హాఫిజ్ జబ్బార్ హాజీ ఖాదర్ సాబ్, ఎక్బాల్, మాబు, ఫక్రొద్దిన్, యునుస్, జీలాన్, రియాజ్, పద్మాకర్, తది తరులు పాల్గొన్నారు.

బైబై... వినాయకా

కనేకల్‌లో భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ మండల కేంద్రంలో ఉరవకొండ రోడ్డులో ప్రతిష్టించిన ఏకదంత వినాయక స్వామి నిమజ్జన మహో త్సవం ఆదివారం అంగ రంగ వైభవంగా జరిగింది. డిజె సౌండ్‌తో ట్రాక్టర్‌పై స్వామివారిని కూర్చొని పెట్టి మేళా తాళాలతో తప్పట్లతో ఊరేగింపు చేశారు. ఉరవకొండ రోడ్డు యూత్ ఆధ్వర్యం లో వినాయక ఉత్సవాలే కాకుండా చిన్ననాగుల మహోత్సవాలు, రక్తదాన శిబి రాలు, జవాన్లకు నివాళులర్పిస్తూ కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహిస్తూ మండలంలోని యూత్‌కు ఆదర్శంగా నిలుస్తున్నారు. అనంతరం రామ్ నగర్ నందు గల హెచ్ఎల్సీ కాలవలో నిమర్జనం కార్యక్రమం నిర్వహించారు.

ఆమరణ నిరాహార దీక్ష భగ్నం

పోలీసులతో వాగ్వాదానికి దిగిన ఉన్నం కుమారులు

విశాలాంధ్ర-బ్రహ్మసముద్రం : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఉన్నం మారుతి చౌదరి ఆధ్వర్యంలో శనివారం ఆమరణ నిరాహార దీక్షకు ఆ పార్టీ నాయకులతో కలిసి కూర్చున్నారు. అయితే పోలీసులుఆదివారం 2.30 నిమిషాలకు దీక్షా శిబిరానికి వెళ్లి భగ్నం చేసి మారుతి చౌదరిని అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చంద్రబాబు ను వెంటనే విడుదల చేయాలని, లేకుంటే ప్రాణత్యాగానికైనా సిద్ధమని.. మీరు ఎక్కడికి తీసుకెళ్ళిన అక్కడే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని చెప్పడంతో పోలీసులకు ఉన్నాం తనయులకు వాగ్వాదం జరిగింది. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నిన తెలుగు తమ్ముళ్లు వెనక్కి తగ్గేది లేదని ధీమా వ్యక్తం చేశారు. అరెస్ట్ అయిన వారిలో మండల ప్రెసిడెంట్ గోళ్ళ వెంకటేశులు, మాజీ మండల కన్వీనర్ గురుప్రసాద్ నాయకులు కలరు.

యోగాసనాలను పాఠ్యాంశాలలో చేర్చాలి..

- పిల్లలకు యోగాసనాలను అలవాటు చేయాలి..
-యోగాసనాల సాధనకు వయసుతో సంబంధం లేదు..
-శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ కే.శ్రీనివాసరావు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: యోగాసనాలను పాఠ్యాంశాలలో పొందపరచాలని, పిల్లలకు చిన్నప్పటి నుంచి యోగాసనాలను అలవాటు చేయాలని శాశ్వత లోకదాలత్ చైర్మన్ జస్టిస్ కే.శ్రీనివాసరావు పేర్కొన్నారు. రెవెన్యూ కాలనీలో ఉన్న వివేకానంద కేంద్రంలో యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారి అనుబంధ సంస్థ అయిన అనంత జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ వారు అనంత, పుట్టపర్తి జిల్లాల చిన్నారులకు యోగాసన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంత జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం రాజశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ జస్టిస్ కే శ్రీనివాసులు, యువజన సంక్షేమ డిప్యూటీ కలెక్టర్ కేశవ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం స్పోర్ట్స్ విభాగంలో ఒకటైన యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ద్వారా యోగాసనాలు పోటీలను జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి నిర్వహించి పోటీలలో గెలుపొందిన వారిని జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి పంపడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా అనంత, పుట్టపర్తి జిల్లాల విద్యార్థులకు యోగాసనాల పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్య అతిథి అయినటువంటి జస్టిస్ మాట్లాడుతూ... యోగాసనాలను ప్రతి పాఠశా లలో పిఈటి సెక్షన్‌లో 15 నిమిషాల పాటు యోగాసనాల గురించి అవగాహన తెలియచేస్తూ ఆసనాలపై వారికి శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేటి పిల్లలు రేపటి పౌరులని ఇటువంటి ఆరోగ్య అంశాలను తెలియజేయాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. యోగాసనాలు వేయడానికి వయసుతో సంబంధం లేదని ఒక ట్యూటర్ ద్వారా నేర్చుకోవాలన్నారు. జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. డిప్యూటీ కలెక్టర్ కేశవ నాయుడు మాట్లాడుతూ.. యోగాసనాలను పాఠ్యాంశాలు చేసే దిశగా ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదేశాలు లేవన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకో పోతానని వివేకానంద యోగ కేంద్రం తరఫున ఈ విషయంగా వినతి పత్రం ఇవ్వాలని వారు సూచించారు. దీర్ఘకాలిక రోగాల నిర్మూలనకు యోగాసనాలు ఎంతగానో వారు తెలియజేశారు. చిన్నప్పటి నుంచి యోగాసనాల పట్ల అవగాహన కల్పిస్తున్న వారి తల్లితండ్రులను అభినందిం చారు. కార్యక్రమంలో వివేకానంద యోగ కేంద్ర సభ్యులు మారుతి ప్రసాద్, పూజారి శ్రీనివాసులు, పుట్టపర్తి యోగ స్పోర్ట్స్ సభ్యులు సుబ్బరాయుడు, దివాకర్, కృష్ణవేణ పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్ మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన ఎస్పీ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనారోగ్యంతో మృతి చెందిన రాప్తాడు హెడ్ కానిస్టేబుల్ గోవిందప్ప మృతదేహానికి ఆదివారం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. కళ్యాణదుర్గం మండలం దేవాదులకొండ గ్రామానికి చెందిన గోవిందప్ప 1993 సంవత్సరంలో పోలీసుశాఖలో కానిస్టేబుల్ గా చేరారు. శెట్టూరు, తాడిపత్రి, హిందూపురం, రామగిరి, పెనుకొండ, ఇటుకలపల్లి పోలీసు స్టేషన్లలో పనిచేశాడు. అనారోగ్యంతో బాద పడుతూ నిన్న రాత్రి అనంతపురంలో చనిపోయాడు. ఈయనకు భార్య రాజేశ్వరి, కొడుకు ఉన్నారు. దేవాదులకొండ గ్రామంలో జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీని వాసులు, కళ్యాణదుర్గం, ఇటుకలపల్లి సి.ఐలు తేజోమూర్తి, నరేంద్ర రెడ్డి, రాప్తాడు ఎస్సై ఆంజనేయులు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి రూ.10 వేల ఆర్థిక సాయం

విశాలాంధ్ర-శింగనమల: గార్లదిన్నె మండలంలోని మర్తాడు గ్రామం లో నివాసంఉంటున్న 'షేక్అమ్మ కూతురి వివాహానికి నిరుపేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. నిరుపేద కుటుంబాల వివాహానికి ఆర్థిక సహాయం అందిం చడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ గోరకాటి వెంకటేష్, అనంతపురం పార్లమెంట్ టీసీసెల్ అధికార ప్రతినిధి గోసుల సుబ్బయ్య, క్లస్టర్ ఇంచార్జ్ ఆవుల శ్రీనివాసులు, ఐ టిడిపి మండల అధ్యక్షుడు మదమంచి శ్రీధర్, ఆవుల సురేష పాల్గొన్నారు.

మున్సిపల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-గుంతకల్లు: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో ఆదివారం పొట్టి శ్రీరాముల కోడలు వద్ద నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఏఐటియుసి మండల వర్కింగ్ ప్రెసిడేంట్ సురేష్ , సీపీఐ మండల కార్యదర్శి రాములయ్య మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మి కులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.ఇంజనీరింగ్ పారిశుధ్య కార్మికులందరికీ రూ.26 వేల వేతనం ఇవ్వాలని, స్కూల్ స్లిపర్స్ క్లాప్ ఆటో డ్రైవర్లకు కనీస వేతనాలు ఇవ్వాలని, జీపీఎఫ్ ఖాతాలు తెరిచాలని, ఓపిఎస్ అమలు చేయాలని, ఈపీఎఫ్ సమస్యలు పరిష్కరించాలని, ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొండయ్య, నరసయ్య, మాతయ్య పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌కు వెళ్లే రహదారి మురుగుమయం ..

దుర్వాసన బాధ ఎప్పుడు తగ్గునో ?

నిల్వ చేరిన మురుగులో వృద్ధి చెందుతున్న దోమలు

రోడ్డుపై నిలిచిన మురుగునీరు..

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని భోగసముద్రం టు అనంతపురం వెళ్లే ప్రధాన రహదారిలో నందలపాడు, రైల్వే స్టేషన్ వెళ్లే రహదారిలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద నిత్యం మురుగునీటితో జలమయం అవుతోంది. దీంతో రహదారి వెంబడి వెళ్లే నందలపాడు, రైల్వే స్టేషన్ ప్రజలు, ప్రయాణికులు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్, నందలపాడు కు వెళ్లే ప్రజలు, ప్రయాణికులు మాట్లాడుతూ ఈ రహదారిపై వెళ్లాలంటే వాహనంలో పోయిన, నడిచి వెళ్లిన ఆ మురుగునీరు తమపై పడుతుండటమే కాకుండా దుర్వాసన వెదజల్లుతోందన్నారు. అంతేకాకుండా చినుకు పడిందంటే రహదారి అంతయు వర్షపు నీరు, మురుగునీరు కలిసి తాండవం ఆడుతూ ఉంటుంది. ఈ సమస్య సంవత్సర పొడవునా ఉంటున్నది. నిల్వ చేరిన మురుగునీటిలో దోమలు ఉత్పత్తి చెంది అనారోగ్యం పాలవుతామని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించవలసిన అధికారులు, నాయకులు బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిం చడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు, ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఈ సమస్యను పరిష్క రించవలసిన అధికారులు, రాజకీయ నాయకులు ఈ రోడ్డుపై నిత్యం తిరుగుతూనే ఉంటారు... కానీ దీనిపై తాత్కాలిక చర్యలు తీసుకుంటున్నారే తప్ప శాశ్వత చర్యలు తీసుకున్న పాపాన పోలేదని ఆ కాలనీ ప్రజలు ప్రయాణికులు వాపోతున్నారు. కావున ఇప్పటికైనా అధికారులు, నాయకులు క్షేత్రస్థాయిన పరిశీలించి ఈ మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు ప్రయాణికులు వేడుకుంటున్నారు.

రాజకీయంగా ఎదుర్కోలేకే అక్రమ కేసులు

విశాలాంధ్ర-ఉరవకొండ: టీడీపీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా ఉరవ కొండలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరా హార దీక్షలు ఆదివారం కూడా కొనసాగుతున్నాయి. నియోజక వర్గానికి చెందిన ఆ పార్టీ కురుబ సంఘం, టీడీపీ నాయకులు ఈ దీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహం నుంచి రిలే దీక్ష శిబిరం వరకు ర్యాలీ చేపట్టారు. రాజకీ యంగా ఎదుర్కోలేక అక్రమ కేసులు నమోదు చేయిస్తున్నదని ఆరో పించారు. అవినీతిని, అక్రమాలను ప్రశ్నించిన వారందరిపై కూడా కేసులు పెట్టడం జైలుకు పంపడం చేస్తూ ముఖ్యమంత్రి నియంతలా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. చంద్రబాబుపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

భక్త కనకదాసు సేవలు మరువలేనివి..

- కురువ సంఘం సభ్యులు
-గోరంట్లలో కనకదాసు విగ్రహ ప్రతిష్ఠకు భూమి పూజ...

విశాలాంధ్ర-గోరంట్ల: ఆధునిక కవి తత్వవేత్త సంగీత కారుడు స్వరకర్త గొప్ప కృష్ణ భక్తుడైన కురువల కుల ఆరాధ్య దైవమైన భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్ట భూమి పూజ కార్యక్రమం మండల కురువ సంఘం ఆధ్వర్యంలో గోరంట్ల హిందూపురం ప్రధాన రహదారి పక్కన(తహసీల్దార్ కార్యాలయం వెళ్ళు దారి) ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కురువ సంఘం గౌరవాధ్యక్షులు వెంకటేష్, అధ్యక్షులు దంత వైద్యులు గిరి ప్రసాద్, ఉపాధ్యక్షులు సత్యనారాయణ నేతృత్వంలో మండల కురువకుల సోదరులు స్థానిక గోరంట్ల సర్పంచ్ సరోజ నాగేనాయక్, జడ్పిటిసి పాలేజయరాం నాయక్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి, అగ్రి అడ్వైజర్ కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి తదితర వైసిపి నాయకులు హాజరయ్యారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ... పట్టణంలో కురువ కుల ఆరాధ్య దైవమైన కనకదాసు విగ్రహం ఏర్పాటు చేయాలని స్థల ఏర్పాటుకు సేకరణకు సహకరించిన వైసీపీ జిల్లా అధ్యక్షులు పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్నారాయణకు స్థానిక వైసీపీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనకదాసు శ్రీకృష్ణ భక్తుడని, శ్రీకృష్ణ భగవానుడు ఉన్న ఉడిపికి కనకదాసుకు ప్రత్యేక అనుబంధం ఉందని, ఎవరైనా శ్రీకృష్ణుని భక్తుడు కనకదాసు ను ఉడిపి కృష్ణుని గురించి ఆలోచించలేరని, ఉడిపి ఆలయంలోకి ప్రవేశించినప్పుడు గంభీరమైన కనకగోపురం ప్రతిఒక్కరి దృష్టిని ఆకర్షిస్తుందని, ఆ గోపురం క్రింద భాగంలో కనక కిటికీ ఉంటుందని, ఆ కనక కిటికీ ఒక ప్రత్యేకత ఉందని, శ్రీకృష్ణదేవరాయల గురువైన వ్యాసరాయ స్వామీజీ అభ్యర్థనపై కనకదాసు ఉడిపికి వచ్చిన సందర్భంలో ఆ సందర్భంలో అక్కడున్న బ్రాహ్మణులు కనకదాసును తక్కువ కులం వాడని చిన్నచూపుతో బయటకు పంపించేశారన్నారు. ఆ సందర్భంలో కనకదాసు ఆలయం బయట పడమటి భాగంలో కూర్చుని బాధపడుతూ ఎలాగైనా శ్రీకృష్ణుని దర్శనం చేసు కోవాలని ఎంతో భక్తి భావంతో శ్రీకృష్ణ కీర్తనలు చేశాడన్నారు. ఆ సందర్భంలో గుడిగోడ పడిపోయి శ్రీకృష్ణ మూల విరాట్ విగ్రహం పడమటి వైపునున్న కనకదాసు వైపు కు మళ్లిందని, అప్పుడు కనకదాసు శ్రీకృష్ణుని దర్శనం చేసుకున్నాడన్నా డన్నారు. సాధారణంగా భక్తుడు భగవంతుని దగ్గరకు వెళ్తాడు కానీ.. భక్తాగ్రేసురుడైన కనకదాస వైపుకే భగవంతుడు దర్శనం చేసుకున్నాడని తెలిపారు. ఈ కారణంగానే ఉడిపి ఆలయంలో తూర్పు ప్రధాన ద్వారం తూర్పుముఖంగా ఉన్నప్పటికీ శ్రీకృష్ణుని మూలవిరాట్ విగ్రహం మాత్రం పడమర ముఖంగా ఉందన్నారు. అంతటి మహోన్నతమైన కురువ వంశంలో మేము పుట్టినందుకు తామెంతో గర్వపడుతున్నామని అన్నారు. భూమి పూజకు విచ్చేసిన మండల కురువ కుల సోదరులకు , ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

హాస్టళ్లకు ఆమడ దూరంలో వార్డెన్లు

గాలిలో దీపంలా విద్యార్థుల భద్రత

కుళ్లిపోయిన టమాటా..

కదిరి హాస్టళ్లో మద్యం బాటిళ్లు

విశాలాంధ్ర-కదిరి: హాస్టళ్లకు ఆమడ దూరంలో వార్డెన్లు ఉండడంతో వసతి గృహాల విద్యార్థుల భద్రత గాలిలో దీపంలా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు. ఎక్కడ హాస్టల్ ఉంటే అక్కడే వార్డెన్లు ఉండాలన్న నిబంధనలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. చాలా మంది వార్డెన్లు తాలూకా కేంద్రంలో ఉంటూ 30 నుండి 40కిమీ పైగా దూరంలో ఉన్న హాస్టళ్ల ను పర్యవేక్షిస్తున్నారు. ఉదయం 6గంటలకు హాస్టళ్లలో ఉండాల్సిన వార్డెన్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. కొందరు వార్డెన్ హాస్టళ్లకు ఇంచార్జ్‌గా ఉండడంతో ఒక పూట వెళ్లడం మరో పూట దుమ్మా కొడుతున్నారు. మరి కొందరు వార్డెన్లు హాస్టల్ వర్కర్లకు బాధ్యతలు అప్పగించేసి మమ అనిపిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇక జిల్లా సరిహద్దుల్లోమారు మూల ప్రాంతాల వసతి గృహాల్లో సమస్యలు చెప్పనవసరం లేదు. పట్టణ సమీపంలోని వెనుకబడిన బాలుర కళాశాల వసతి గృహం లో ఉదయం 10మంది విద్యార్థులు అల్పాహారం తిన్నారని మధ్యాహ్నం భోజనం సమయంలో హాస్టల్లో ఎవరూ ఉండటం లేదు. విశాలాంధ్ర విలేకరి ఆరా తీయగా పట్టణంలో ఏదో ఫంక్షన్ ఉండడంతో మధ్యాహ్నం వంట వండ లేదని వంట మనిషి విజయ లక్ష్మీ తెలిపారు. ఇదే విషయంపై వార్డెన్ వివరణ కోరడానికి ప్రయత్నం చేయగా ఫోన్ అందుబాటులో లేరు. వంట గదిలో కుళ్ళిన టమోటాలు, సమీపంలోని గదుల్లో మద్యం బాటిల్లు, వాటర్ బాటిల్లు దర్శనమిచ్చాయి. ఉదయం ఉన్న విద్యార్థులు మధ్యాహ్నం లేకపోవడం నిజంగా ఫంక్షన్ కి వెళ్ళారా లేక ఎక్కడికైయినా వెళ్ళారా ఒకవేళ బయట తిరుగుతుంటూ విద్యార్థులకు ఏదయినా జరగరానిది జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

పర్యవేక్షణ కరువాయే: సంక్షేమ వసతి గృహాల పర్యవేక్షణను ఆయా సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు మరిచారు. రోజుకొక వసతి గృహాన్ని తనిఖీ చేసి లోటుపాట్లను చక్కదిద్దాల్సిన ఉన్నతాధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో వసతి గృహాల నిర్వహణ అస్తవ్యస్తవ్యంగా మారింది. స్టడీ అవర్స్‌ను దాదాపుగా పట్టించుకోలే దన్న విమర్శలు లేకపోలేదు. పలువురు వార్డెన్‌లు కాసుల కక్కుర్తితో మెనూ కుదించి విద్యార్థుల పొట్ట కొడుతున్నారు. వార్డెన్లు ఆడిందే ఆట పాడిందే పాట.

బాలాజీ:: (అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్) .. సొంత పని మీద ఒకరు లేదా ఇద్దరు విద్యార్థులకు పర్మిషన్ ఇస్తాము. ఇలా అందరికీ ఇవ్వడం తన దృష్టికి రాలేదని అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ బాలాజీ చెప్పారు.

ఫుడ్ సేఫ్టీపై జాగ్రత్తలు తప్పనిసరి

జిల్లా ఫుడ్ ఆఫీసర్ రామచంద్ర

విశాలాంధ్ర-ధర్మవరం: ఫుడ్ సేఫ్టీపై జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఫుడ్ ఆఫీసర్ రామచంద్ర పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆహార సంబంధమైన బేకరీ వారికి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వారికి, హెూటల్స్ నిర్వాహకులకు ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికెట్ శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎఫ్ఎస్ఎస్ ఏఐ సర్టిఫైడ్ ట్రైనర్ యశోద దేవి ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ ఇస్తూ, ప్రతి వ్యాపారాన్ని వ్యక్తిగతంగా, పరిశుభ్రతను పాటిస్తూ ఉండాలని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ రామచంద్ర మాట్లాడుతూ ఆహార పదార్థాల్లో నాణ్యత పాటించాలని, సర్టిఫికెట్ తప్పనిసరిగా పొందాలని తెలిపారు. కార్యక్రమంలో పాన్ ఇండియా ట్రైనింగ్ పార్ట్నర్ నిర్వాహకులు సింధు, మోహన్ బాబు, జిల్లా కోఆర్డినేటర్ బాబయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మణిశంకర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నేత్రదానం ఎంతో గొప్పది

విశాలాంధ్ర-ధర్మవరం: నేత్రదానం చేసిన కీర్తిశేషులు కోలమరం రామకృష్ణారెడ్డి సేవలు మరవలేనవని విశ్వదీప సేవా సంఘం సభ్యులు తెలిపారు. ఆదివారం కోళ్ల మోరం రామకృష్ణారెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. పట్టణంలోని విశ్వదీపా సేవా సంఘం వారు నేత్రదానంపై ఆ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడంతో, కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు విశ్వదీప సేవా సంఘం ఆధ్వర్యం లో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఎల్వి ప్రసాద్ ఆసుపత్రి టెక్నీషియన్ నాగరాజు నేత్రాలను సేకరించారని చెప్పారు. ఈ సందర్భంగా భార్య సుబ్బమ్మ, కుమారులు చెన్నకేశవరెడ్డి, చిన్న కృష్ణారెడ్డి, కుమార్తెలు సుజాత, అల్లుడు వీరారెడ్డిలకు విశ్వదీప సేవా సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

చలో విజయవాడను అడ్డుకున్న పోలీసులు

విశాలాంధ్ర-ధర్మవరం: ఏపీ రైతు సంఘం, సిఐటియు, ఏఐటీయూసీ రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు, ఏఐటీయూసీ తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి వెళుతున్న అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్‌ను రైల్వే స్టేషన్ పోలీసులు ఆదివారం సాయంత్రం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా జెవి రమణ, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసుల ధమణ కాండ కొనసాగుతున్నదని, కార్మికులను అడ్డుకున్నంత మాత్రాన హక్కుల సాధన కోసం వారి పోరాట పటిమ తగ్గినట్లు కాదని ప్రభుత్వంపై మండిపడ్డారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు చొరవ చూపాలని కార్యక్రమం లో అంగన్వాడి వర్కర్స్ నాయకురాలు పోతక్క, దీని, సరస్వతి, అరుణ పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక గాంధీనగర్‌లో గల శ్రీ చౌడేశ్వరి దేవి తోగట వీర క్షత్రియ కళ్యాణ మండపంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత కీళ్ల మార్పిడి, ఎముకల వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చిందని క్యాంపు దాత మాజీ అధ్యక్షులు శ్రీ తోగట వీర క్షత్రియ సంఘం నాయకులు దాసరి శ్రీరాములు తెలిపారు. ఆదివారం ఈ శిబిరంలో డాక్టర్ బండి అచ్యుత ప్రసాదు, డాక్టర్ అభిషేక్ బార్లీ లచే వైద్య చికిత్సలతో పాటు ఆరోగ్య సంరక్షణకు పలు సూచనలిచ్చారు. శరీర నొప్పులు కాళ్ల నొప్పులకు సంబంధించిన ఎక్రేసు ఆధారంగా చేసుకొని, ప్రతి రోగిని పరీక్షిస్తూ తగిన వైద్య వివరాలను తెలియజేశారు. కార్యక్రమంలో పూజారి నారాయణ, అశ్వర్థ నారాయణ, బండారు ఆదినారాయణ, యుగంధర్‌తో పాటు తొగటవీర క్షత్రియ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల్లో చినుకు పడితే చిమ్మచీకట్లు..

విశాలాంధ్ర-ముదిగుబ్బ: చినుకుపడితే ముదిగుబ్బ, పాతూరు పోరాల్లపల్లి, గుడ్డం పల్లి గ్రామాలలో చీకట్లు అలముకొంటున్నాయి... వేళాపాళా లేని విద్యుత్ కోతలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని భాజపా స్టేట్ కౌన్సిల్ సభ్యులు సోమల ప్రకాష్ నాయుడు ధ్వజ మెత్తారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడ పని చేస్తున్న ఏఈ బదిలీపై వెళ్లడమే కాకుండా ఏడీ కూడా అందుబాటులో లేరన్నారు. వర్షాకాలంలో లైన్‌మెన్ల ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసకొని విద్యుత్ కోతలు విధిస్తున్నారని, సబ్ స్టేషన్‌కు ఫోన్ చేస్తే సరైన సమాచారం అధికారులు ఒకరిపై మరొకరు కుంటి సాకులు చెబుతున్నారన్నారు. చీకట్లు దోమల వల్ల మలేరియా, డెంగీ, విష జ్వరాలు బారినపడే ప్రమాదం అధికంగా ఉందన్నారు. ఉన్నతాధికారులు చొరవతీసుకుని నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని కోరారు.

హత్య కేసులో మరో 8 మంది అరెస్టు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: దొరిగల్లు క్వార్టర్స్ లో నాలుగు రోజుల క్రితం జరిగిన మంజుల అనంతయ్య, ఎం.కోనప్ప, దొరిగల్లు క్వార్టర్స్ గ్రామం, ముదిగుబ్బ మండలం అను వ్యక్తి హత్య కేసులో మరో ఎనిమిది మంది నిందితులను అరెస్టు చేసినట్లు సిఐ యతీంద్ర తెలిపారు. చెడిపోతుల మనోహర్(28), కమతం చంద్రశేఖర్(29), చెడిపోతుల చంద్రశేఖర్(32), చీమల పవన్‌కుమార్(25), చీమల ప్రసాద్(46), గొరవ సునిల్(22),చెడిపోతుల బాలచంద్రుడు ఏ బాలచంద్ర, 29), చెడిపోతుల విజయ్ కుమార్(22) అందరూ దొరిగల్లు క్వార్టర్స్కు , చెందిన వారు. రిమాండ్ కు పంపడమైనదిఅని . సీఐ ఎతింద్ర తెలిపారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సులు

విశాలాంధ్ర-కదిరి: అరుణాచలంలో 29న పౌర్ణమి సందర్భంగా జరగబోవు గిరిప్రదక్షిణకు భక్తుల సౌకర్యార్థం డిపో నుండి 28వ తేదీ గురువారం మధ్యాహ్నం12.30 గంటలకు సూపర్ లగ్జరీ, ఎక్స్-ప్రెస్ ప్రత్యేక బసుప్సలు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజరు బి.మైనోద్దీన్ తెలిపారు. బస్సు కాణిపాకం,గోల్డెన్ టెంపుల్ దర్శన అనంతరం అరుణాచలం చేరుకొంటుందన్నారు. సూపర్ లగ్జరీ బస్సు చార్జి రూ.1270, ఎక్స్-ప్రెస్ సర్వీసుకు రూ.900 గా నిర్ణయించామని ఆన్లైన్ ఫోన్ పే ద్వారా టికెట్లు పొందవచ్చునని తెలిపారు.

పాదయాత్ర చేస్తున్న కార్యకర్తకు సంఘీభావం

విశాలాంధ్ర-ముదిగుబ్బ : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు త్వరగా జైలు నుంచి బయటకు రావాలని కోరుకుంటూ ఏడుకొండలవాడు శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శనార్థం కళ్యాణదుర్గం నుండి పాదయాత్రగా బయలుదేరారు టీడీపీ మండల నాయకులు వేణుగోపాల చౌదరి. మధ్యమంలో ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలానికి చేరుకున్న సందర్భంగా మండల టీడీపీ నాయకులు వేణుగోపాల చౌదరికి సంఘీభావం తెలుపుతూ వారితోపాటు 2 కిలోమీటర్లు పాదయాత్రలో పాల్గొన్నారు. గుంజేపల్లికి చెందిన కనుమ రామకృష్ణ, చెర్లోపల్లి కృష్ణమూర్తి దారి ఖర్చులకు ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో ముదిగుబ్బ పట్టణాధ్య క్షులు తుమ్మల మనోహర్, గడ్డం మోహన్, మల్లెల నారాయణ స్వామి తుమ్మల సూరి, గోసల కృష్ణమూర్తి, చికెన్ తిరుపాలు, రంగనాయకులు, మహబూబ్ పీరా, రాశి పల్లి ఆనంద్, నాగార్జున పాల్గొన్నారు.

చలో విజయవాడకు అంగన్‌వాడీలు..

విశాలాంధ్ర-హిందూపురం: హిందూపురం ప్రాజెక్ట్ నుండి చలో విజయవాడ మహాధర్నా కార్యక్రమానికి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆదివారం బయలుదేరారు. అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ సంపూర్ణమ్మ, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో పనిచేస్తున్న అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26వేలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా నాయకురాలు మాలిన, ఆనందమ్మ, లక్ష్మీదేవమ్మ, చంద్రకళ, లలిత, హిందూపురం ప్రాజెక్టు నాయకురాలు భాగ్యమ్మ, శశికళ, నాగమణి, జ్యోతి, రజనీ, లిలమ్మ, రుక్మిణీ, అంజినమ్మ హాజరయ్యారు.

బుక్కపట్నం చెరువులోకి వర్షపు నీరు

విశాలాంధ్ర- కొత్తచెరువు: రెండు రోజు లుగా భారీ వర్షాలు రావడం తో చిత్రావతి నది నుంచి నీరు బుక్కపట్నం చెరువు లోకి చేరుతోంది, అలాగే హంద్రీనీవా కాలువ నీరు రావడంతో చెరువులోకి వెళ్తున్నాయి. ఈ రెండు రోజులు 135 మిల్లీమీటర్ల వర్షం పడటంతో మండలంలోని వాగులు వంకలు చెక్ డ్యాములు కుంటలు నిండి ప్రవహిస్తున్నాయి. దీంతో బోరు బావుల్లో భూగర్భ జలాలు పెరగడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పోలా రామాంజనేయుల సేవలు మరుపురానివి

విశాలాంధ్ర-ధర్మవరం: సిపిఎం సీనియర్ నాయకులు, ఏపీ రాష్ట్ర చేనేత కార్మిక సంఘం కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ పోలా రామాంజనేయులు చేసిన సేవలు అనన్యమైనవని సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వీరితోపాటు సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంభూపాల్, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, ఓబులు, ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ, ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి జింక చలపతి, సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు పాల్గొన్నారు. అనంతరం వేమయ్య యాదవ్‌తో పాటు రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ చేనేత కార్మిక సమస్యలపై పరు దపాలుగా ఉద్యమాలు చేసి విజయాన్ని సాధించిన ఘనత వారికే దక్కిందన్నారు. చేనేత కార్మికుల కోసం జైలు కూడా వెళ్లిన సందర్భాలు చాలా ఉన్నాయని, పోలా రామాంజనేయులు అందరికీ ఆదర్శప్రాయుడైనారని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు వెంకటనారాయణ, రవికుమార్, రమణ, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు,, పెద్దన్న ,సిపిఎం ప్రధాన కార్యదర్శి నామాల నాగా ర్జున, సిపిఎం సీనియర్ నాయకులు భాష, నారాయణ, జేవి. రమణ, ఎస్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ తో పాటు పోలా రామాంజనేయులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ బారాలు తగ్గించాలి... రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు అధికమై సామాన్య ప్రజానీకానికి భారంగా మారిందని వెంటనే ప్రభుత్వం విద్యుత్ ద్వారాలను తగ్గించాలని రైతు మీటర్లకు స్మార్ట్ మీటర్ల బిగింపు వెంటనే నిలిపివేయాలని శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. ఈనెల 27న పుట్టపర్తిలో జరిగే ధర్నా జయప్రదం చేయాలన్న కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దన్న, జిల్లా కార్యదర్శి జే వి రమణ, సిపిఎం నర్సింలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్దన్న, సీఐటీయూ పట్టణ కార్యదర్శి అయూబ్, సిపిఎం పట్టణ కార్యదర్శి నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

సైకో సీఎం నిరంకుశ వైఖరి ప్రజల్లోకి తీసుకెళ్దాం..

మాజీ మంత్రి పరిటాల సునీత

విశాలాంధ్ర-రాప్తాడు: టిడిపి అధినేత మాజీ సీఎం చంద్రబాబునాయుడు ఎలాంటి తప్పు చేయకపోయినా సైకో సీఎం జగన్ అక్రమంగా అరెస్టు చేయించి జైలుకు పంపించారని... ఆయన తన నిజాయితీని నిరూపించుకుని కడిగిన ముత్యంలా బయటకు వస్తారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు రిమాండును నిరసిస్తూ అనంతపురం రూరల్ మండలం పాపంపేటలో రాప్తాడు నియోజకవర్గ తెలుగు యువత, ఐటీడీపీ, టీఎన్ఎస్ఎఫ్ కమిటీల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేశారు. ఈ దీక్షకు మాజీ మంత్రి పరిటాల సునీత సంఘీభావం తెలిపి మాట్లాడారు. చంద్రబాబుపై మోపిన అక్రమ కేసులన్నీ అబద్ధాలేనని, సైకో సీఎం నిరంకుశ వైఖరిని ప్రజలోకి తీసుకెళ్దామన్నారు. న్యాయస్థానంలో చంద్రబాబు ఏంటో కచ్చితంగా నిరూపించుకుంటారన్నారు. రాప్తాడు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు మద్దినేని కృష్ణ, ఐ-టీడీపీ అధ్యక్షుడు చల్లా నాయుడు టిన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు భార్గవ్, రాప్తాడు, అనంతపురం రూరల్, రాప్తాడు తెలుగు యువత మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, అనిల్, టీఎన్ఎస్ఎఫ్ రాప్తాడు, అనంతపురం రూరల్ మండల అధ్యక్షులు రాప్తాడు కరే మురళి, బుల్లెట్ రఫీ, బుల్లె బాల ఉజ్జినప్ప, అనంతపురం రూరల్ మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్, మాజీ ఎంపీపీ మాధవి, రూరల్ కన్వీనర్ జింక సూర్యనారాయణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నారాయణస్వామి, పంపు కొండప్ప, దగ్గుబాటి శీనా, గంగలకుంట రమణ, రామసుబ్బమ్మ, రాగే మురళి, ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

విశాలాంధ్ర - అగళి : అగళిలో వినాయక చవితిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమకు ఏడు రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వ హించారు. కుడుములు, ఉండ్రాళ్లతో గణేశునికి నైవేద్యంగా సమర్పించి ఏడు రోజులు విశేష పూజలు చేపట్టారు. ఆదివారం సాయంకాలం ప్రత్యేకంగా అలంకరణ చేసిన ట్రాక్టర్లో గణనాథుడుని కూర్చోబెట్టి నిమజ్జనానికి గ్రామాల పురవీధుల గుండా దప్పు వాయిద్యాలతో డీజేల సందడి చేస్తూ జన సమూహంలో యువకులు రంగులు చల్లుకుంటూ స్టెప్పులు వేసుకొని వెళ్లడం చూపరులను బాగా ఆకట్టుకుంది.

దళిత గిరిజనలకు భూ పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: దళిత,గిరిజనలకు సాగు భూములు దక్కే వరకు పోరాటం చేస్తామని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. ఆదివారం ఉరవకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాకేహరి మాట్లాడుతూ.. అధిక శాతం భూములు కొందరి చేతుల్లో బందీగా ఉన్నాయని, నిరుపేదలకు భూములు కరువైయ్యాయని వాపోయారు. పేదరిక నిర్మూలన జరగాలంటే నిర్దీత భూ హక్కు కల్పించి ప్రతి నిరుపేదకు భూ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు చాబల సురేష్ బాబు.దాసరి రామాంజనేయులు, ప్యాపిలి తిప్పయ్య, ఎర్రిస్వామి, ఓబులేసు, బ్రాహ్మణ పల్లి దొనతిమ్మప్ప. యోగానంద పాల్గొన్నారు.

రక్తదానం పలువురికి ప్రాణదానం

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పట్టణ చైర్మన్ డాక్టర్.నరసింహులు

విశాలాంధ్ర-ధర్మవరం: రక్తదానం పలువురికి ప్రాణదానమవుతుందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ధర్మవరం చైర్మన్ డాక్టర్ నరసింహులు పేర్కొన్నారు. ఆదివారం వారి స్వగృహంలో వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలతో రక్తదానం ఆవశ్యకతపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ పోలా ప్రభాకర్ పాల్గొని సంస్థ విధి విధానాలు, ప్రయోజనాలను తెలియజేశారు. అనంతరం డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా అక్టోబర్ 1వ తేదీన రక్తదాతలతో, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధర్మవరం పట్టణంలోనే ఏ గ్రూపునకు సంబంధించిన రక్తాన్ని అన్నివేళలా ఇవ్వడానికి తగిన ప్రణాళికలను తయారు చేస్తున్నామని, రక్తం అవసరమున్నవారు, మరొకరితో రక్తం ఇచ్చే అలవాటును చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సభ్యులు నరేంద్ర రెడ్డి, రమేష్ బాబు, నారాయణస్వామి,డాక్టర్ నిర్ధారన్, జయశ్రీ, రాఘవ, రక్త బంధం ఆర్గనైజేషన్ సభ్యులు రవి వర్ధన్, అప్సర్ పాల్గొన్నారు.

కాలినడకతో సంపూర్ణ ఆరోగ్యం..

- డి.ఎస్.పి శ్రీనివాసులు
- డీసీవిసీ సంస్థ ఆధ్వర్యంలో వాక్ ఫర్ హెల్త్

విశాలాంధ్ర-ధర్మవరం: కాలినడక అనేది చక్కటి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుందని డిఎస్పి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం ధర్మవరం వాకింగ్ క్లబ్ (డీసీవిసీ) సంస్థ వారు వాక్ ఫర్ హెల్త్ అనే కార్యక్రమాన్ని డిఎస్పి చేత ప్రారంభించారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ నేటి సమాజంలో వయస్సుతో నిమిత్తం లేకుండా కాలినడక (మార్నింగ్ వాక్) శరీర దృఢత్వంతో పాటు ఆరోగ్యాన్ని ఇవ్వడంలో ఎంతో సహకరిస్తుందని తెలిపారు. ప్రతిరోజు ఉదయము సాయంత్రము లేదా రాత్రి నడవడం అలవర్చుకుంటే చక్కటి ఆరోగ్యాన్ని పొందు పొందే అవకాశం ఉందని తెలిపారు. కాలేజీ గ్రౌండ్ నుండి పోతుకుంట దగ్గర గల ప్రియదర్శిని విద్యా మందిర్ వరకు తిరిగి కాలేజీ గ్రౌండ్ వరకు దాదాపు 5 కిలోమీటర్లు నడకను దాదాపు 100 మంది దాకా కొనసాగించారు. కాలినడకన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి డీసీబీసీ గౌరవ అధ్యక్షులు ఘోర కాటి పెద్దారెడ్డి, అధ్యక్షుడు బాబా ఫక్రుద్దీన్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, కార్యదర్శి జబీవుల్లా కృతజ్ఞతలను తెలియజేశారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడి ను నిజం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం, డిసివిసి కార్యవర్గ సహాయ కార్యదర్శి భాషా, కోశాధికారి ఓం ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు సుజిత్ కిషోర్, సురేష్, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యమే మా లక్ష్యం...

- ఆలయ అధ్యక్షులు బంధనాదం వెంకటరమణ

విశాలాంధ్ర-ధర్మవరం: పేద ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యమని తొగట వీధిలో శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయఆలయ కమిటీ అధ్యక్షులు బంధనాదం వెంకటరమణ, క్యాంపు చైర్మన్ దాసరి వెంకటేశులు (చిట్టి) పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని తొగట వీధిలో శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో 91వ ఉచిత వైద్య చికిత్స శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరం ప్రతినెల దాతల సహాయ, సహకారాలతో నిర్వహించడం మాకెంతో సంతోషాన్ని ఇస్తోందని తెలిపారు. నేడు శిబిరం దాతగా కీర్తిశేషులు దాసరి ఓబులమ్మ కీర్తిశేషులు దాసరి నారప్ప జ్ఞాపకార్థం వీరి కుమారుడు ప్రమీల, దాసరి మంజునాథ్ అండ్ సన్స్ వారు నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. నిష్ణాతులైన వైద్యులు డాక్టర్ వివేక్ కుళ్లాయప్ప, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సాయి స్వరూప్, డాక్టర్ సుబ్రహ్మణ్యం పూజారి, డాక్టర్ ఎం.నాగప్రసాదులు వైద్య చికిత్సలతో పాటు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, సూచనలు తెలియజేశారు. 220 మంది రోగులకు నెలకు సరిపడు మందులను కూడా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరివెళ్ల రాధాకృష్ణ, డాక్టర్ వినయ్, బండి నాగరాజు, మామిళ్ల అశ్వత్ నారాయణ, సోము, పెద్దకోట్ల విజయ్, భాస్కర్,కాచర్ల నారాయణస్వామి, మేకల శివయ్య, శీలం శ్రీ రాములు, తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మంత్రిని కలిసిన కోట్ల రంగనాథ్

విశాలాంధ్ర-గుడిబండ: మడకశిర పట్టణంలో గల మధుగిరి సర్కిల్‌లో శ్రీ భక్త కనకదాస్ విగ్రహ ఆవిష్కరణకు కర్ణాటక గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బైరైతి సురేష్ ను ఆహ్వానిస్తూ బెంగళూరులోని మంత్రి నివాసానికి వెళ్లి ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని కోరినట్లు మడకశిర కురుబ సామాజిక సంఘం తరఫున మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి ఆహ్వానించినట్లు కోట్ల రంగనాథ్ తెలిపారు. కార్యక్రమంలో కోట్ల రంగనాథ్, బీమరాయ నపల్లి లోకేష్, భక్తరపల్లి పురుషోత్తం, నవీన్, పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయం వద్ద 200 మందికి అన్నదానం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ గ్రామంలో ఉన్న అయ్యప్ప స్వామి గుడి వద్ద ఆదివారం వివిధ గ్రామాల నుండి వచ్చిన గ్రామీణ పేదలు 200 మందికి నారాయణ సేవలో భాగంగా అన్నదాన కార్యక్రమం, వాటర్ పాకెట్లను ఇవ్వడం జరిగినది. కార్యక్రమానికి విశ్వనాథయ్య సహకరించారని సత్యసాయి తాలూకా సేవా సమితి అధ్యక్షుడు శంకర్ తెలిపారు.